పత్రికాప్రకటన కాకినాడ, 6.7.2018.

గ్రామదర్శిని-గ్రామవికాసం కార్యక్రమం క్రింద రానున్న 6 నెలల్లో నిర్ధిష్ట లక్ష్యాలు, ప్రాధాన్యతలతో ప్రత్యేక అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను కోరారు.

శుక్రవారం మద్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ ఓడిఎఫ్ ప్లస్, సంక్షేమం, రియల్ టైమ్ గవర్నెన్స్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నాటికి తమ ప్రభుత్వం 1500 రోజుల పాలన పూర్తి చేసుకోనుందని, ఈ కాలంలో ఎన్నో ఇబ్బందులను, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాలకు బాటలు వేసామన్నారు. ఈ కృషి ద్వారా రాష్ట్రంలో గణనీయ స్థాయిలో ఆర్థిక వికాశం, మెరుగైన జీవన ప్రమాణాలు ఆవిష్కృతమైయ్యాని, ఈ ప్రయోజనాలు ప్రజలకు సమగ్రంగా చేరేలా లక్ష్యాలు, ప్రాధాన్యతలు నిర్ధేశించుకునీ ఈ నెల 16వ తేదీ నుండి 6 నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామదర్శిని-గ్రామవికాశం కార్యక్రమాలను చేపట్టనున్నామని తెలిపారు. ప్రజల సంతోష, సంతృప్తి స్థాయిలే పాలన సమర్థతకు గీటురాయని, అంకితభావంతో కూడిన సుపరిపాలనతో అధికారులు వాటిని సాధించాలన్నారు. కేవలం సమస్యలకు కారణాలను గుర్తించడం, విశ్లేషించడం సరిపోదని, వాటిని సమూలంగా నివారించేందుకు పరిష్కారాలను చేపట్టాలని సూచించారు. వచ్చే డిశంబరు మాసాంతానికి అన్ని జిల్లాల్లో ఓడిఎఫ్ ప్లస్ పరిశుభ్రతా ప్రమాణాను నెలకొల్పాలని ఆదేశించారు. ఇందులో భాగంగా 9 వేల గ్రామాల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్‌లు నిర్మించాలన్నారు. జనాభా 5 వేలు దాటిన గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్‌లు, 2 వేల నుండి 5వేలు లోపు జనాభా గ్రామాల్లో కవర్డ్ ఓపెన్ డ్రయిన్‌లు, 2వేల లోపు జనాభా గ్రామాల్లో సోక్‌పిట్‌లను రానున్న 4 నెలల్లో ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. వచ్చే అక్టోబరు -2వ తేదీ నాటికి అన్ని జిల్లాల్లో సిసిఎంఎస్ వ్యవస్థతో నియంత్రించే ఎల్‌ఈడి వీధిదీపాలు ఏర్పాటు పూర్తి చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుత సీజనలు మలేరియా, డయేరియా వంటి వ్యాధులు నియంత్రణలో ఉన్నాయని, అక్కడక్కడా ఉనికి కనబడుతున్న డెంగ్యూ వ్యాధి నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీల సమావేశాలను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రతి జిల్లాలో కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు చేసేందుకు అనువైన భవన వసతి గుర్తించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 6700 ఎఎన్ఎం సెంటర్లను ఆన్‌లైన్ డాక్టర్ సేవలతో ఈ-పిహెచ్‌సిలుగా ఆభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ శాఖల ద్వారా ఈ ఏడు 3.13 లక్షల మందికి ఆర్థిక స్వావలంబన అందించే పధకాల అమలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. పాలనాంశాలపై పౌర సంతృప్తిని సమీక్షిస్తూ మే నెలలో 75 శాతంగా ఉన్న సంతృప్తి సూచిక జూన్ నెలలో 70.46 శాతానికి తగ్గిందని, ఇందుకు ఆయా అంశాలలో ప్రభుత్వ శాఖలు పనితీరును విశ్లేషించుకుని 80 శాతం ప్రజా సంతృప్తి సాధించాలన్నారు. వివిధ స్థాయిల్లో ఇప్పటికీ మాన్యువల్‌గా జరుగుతున్న పాలన కార్యక్రమాను ఈ ఆఫీస్ ప్రక్రియలోకి తేవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పాల్గొని ఆయా అంశాల క్రింద జిల్లాలో చేపట్టిన కార్యాచరణలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఆయనతో పాటు జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున, అసిస్టెంట్ కలెక్టర్ ధ్యాన్‌చంద్, డిఆర్ఓ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, డిపిఆట ఆనంద్, డ్వామా పిడి బి.రాజకుమారి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)